


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మే 29, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## సీఎం పదవికి సిద్ధరామయ్య
# రాజీనామా

- డీకే శివకుమార్‌కు పగ్గాలు అప్పగించే సంకేతాలు
- జాతీయ రాజకీయాలకు వెళ్లబోనన్న సిద్ధరామయ్య
- సీఎల్పీ నిర్ణయమే తుది అంటూ వీడ్కోలు వ్యాఖ్యలు
- డీకేకు మద్దతుగా కాంగ్రెస్‌లో వేగంగా పరిణామాలు
- ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాతే నాయకత్వ మార్పు

బెంగళూరు : కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు. కొందరు మంత్రులు, అభిమానులు కొనసాగాలని కోరినా ఆయన వెనక్కి తగ్గలేదు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచన మేరకు గురువారం ఉదయం మంత్రివర్గ సహచరులతో అల్పాహార సమావేశం నిర్వహించి తాను పదవి నుంచి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మధ్యాహ్నం 2:45 గంటలకు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రులతో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభుశంకర్‌కు సమర్పించారు. మధ్యప్రదేశ్ పర్యటనలో ఉన్న గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ గురువారం రాత్రికి బెంగళూరుకు చేరుకోనున్నట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. అనంతరం మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య భావోద్వేగ వీడ్కోలు ప్రసంగం చేశారు. ఆపై కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసేందుకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి రణ్‌దీప్‌సింగ్, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా వేర్వేరుగా ఢిల్లీకి చేరుకున్నారు. తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్‌కే అవకాశం దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అధిష్ఠానం సూచన మేరకే

(మిగతా 2వ పేజీలో)

## కాజీపేటలో రైళ్ల తయారీకి వేగం



- ఐదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్ల ఉత్పత్తి లక్ష్యం
- తక్కువ దూర ప్రయాణాలకు ఆధునిక షటిల్ సేవలు
- గంటకు 130 కి.మీ. వేగంతో పర్యావరణహిత రైళ్లు
- విద్యార్థులు, ఉద్యోగులకు ఎక్కువ స్టాప్‌లతో సౌకర్యం
- తుది దశకు చేరిన కాజీపేట రైల్వే తయారీ కేంద్రం

## అమెరికా విమానం కూల్చివేత?.. ఇరాన్ ప్రకటన

- తమ గగనతలంలోకి ప్రవేశించిన విమానాన్ని కూల్చేశామని ఇరాన్ ప్రకటన
- దక్షిణ ఇరాన్‌లోని బుషెహర్ ప్రావిన్స్‌లో ఈ ఘటన జరిగిందన్న ఇరాన్ వర్గాలు
- ఇరాన్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అమెరికా
- తమ విమానాలన్నీ సురక్షితంగా ఉన్నాయని వెల్లడి



## విశాఖ కేంద్రంగా
## కొత్త రైల్వే జోన్.. జూన్ 1 నుంచి కార్యకలాపాలు

- కొత్త జోన్ పరిధిలోకి విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు
- నెరవేరిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీ
- మూడు డివిజన్లకు పరిమితం కానున్న దక్షిణ మధ్య రైల్వే




# తెలుగుజాతి గర్వించే నాయకుడు ఎన్టీఆర్



- మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇందిరమ్మతోపాటు ఎన్టీఆర్ స్ఫూర్తి కనిపిస్తోంది
- నుంచి బలహీనవర్గాల సాధికారత వరకు ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం
- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జీవితాంతం గుర్తుండిపోయే సంఘటనగా అభివర్ణన
- సైబరాబాద్ తరహాలో 'భారత్ ఫ్యూచర్ సిటీ' నిర్మాణంతో లక్షలాది ఉద్యోగాల కల్పన
- 2034 వరకు ప్రజా ప్రభుత్వం కొనసాగాలంటే ప్రజల ఆశీర్వాదం కావాలి: సీఎం

హైదరాబాద్ : తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానటుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా జాతి గర్వించదగ్గ నాయకుడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఎన్టీఆర్ విగ్రహాన్ని ఒక ముఖ్యమంత్రిగా ఆవిష్కరించడం తన జీవితంలో చిరస్మరణీయమైన ఘట్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి సంక్షేమ నిర్ణయంలో ఇందిరాగాంధీతో పాటు ఎన్టీఆర్ స్ఫూర్తి కనిపిస్తోందన్నారు. మైత్రీవనం వద్ద విద్యుత్ కాంతుల నడుమ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు రామకృష్ణ, మోహనకృష్ణలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో

(మిగతా 2వ పేజీలో)



## 20 లక్షల ఇళ్లు కట్టాకే
# ఓట్లు అడగాలి

### మంత్రి పొంగులేటికి కేటీఆర్ సవాల్

- సవాళ్లు కాదు.. ఆచరణలో చేసి చూపించాలని కాంగ్రెస్‌కు హితవు
- హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టింది భారాసేనని వ్యాఖ్య
- 'ఇందిరమ్మ ఇళ్లు' కంటే మా ఇళ్లు మెరుగైనవని కేటీఆర్ వెల్లడి
- రెండున్నరేళ్లలో కట్టిన, కూల్చిన ఇళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- 6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్ల అమలుపై సమాధానం చెప్పాలని నిలదీత

హైదరాబాద్ : రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చాకే ఓట్లు అడుగుతామని గతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఆ సవాల్‌ను ముందుగా అమలు చేసి చూపిన తర్వాతే ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడగాలని ప్రతిసవాల్ విసిరారు. సవాళ్లు చేయడం, ఆ తర్వాత చేతులెత్తేయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటైపోయిందని విమర్శించారు. మాటలకే పరిమితం కాకుండా చేతనైతే ఆచరణలో చేసి చూపించాలని హితవు పలికారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇళ్ల నిర్మాణ అంశంపై మంత్రి పొంగులేటి తనను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో కేటీఆర్ సమాధానం ఇచ్చారు. పేదల స్వగృహ స్వప్నాలను సాకారం చేసిన పార్టీ భారాసేనని

(మిగతా 2వ పేజీలో)

# కేరళ మాజీ సీఎం ఇంటిపై ఈడి దాడులను ఖండిస్తున్నాం.

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.బూర్గు కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 28

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు వినరయి విజయన్ ఇండ్లపై ఈడి చేపట్టిన దాడులను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ఖండిస్తూ చౌటుప్పల్ సిపిఎం పార్టీ మండల, మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ హైవే రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి సొంత ఇల్లు లేదు, పదవికి రాజీనామా చేసి, కిరాయి ఇంట్లో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇంటిపై ఈడి దాడులు చేయడం విడ్డూరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలపై నేరుగా దాడులు జరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను, ప్రశ్నించే మీడియాను సహించలేని స్థితిలో బిజెపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. కమ్యూనిస్టులు నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలను వడ్డీ నటువంటి చరిత్ర, స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్లతోటి పోరాడిన చరిత్ర, నేడు ఈడి దాడులకు భయపడి ప్రశ్నించే హక్కును కోల్పోమని అన్నారు. ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్గా దాడులు చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కారు దుర్వినియోగం చేయడాన్ని తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,



సిపిఎం నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, చీర్క సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య, అంతటి అశోక్, తూర్పునూరు మల్లేష్, చికురు ఈదయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బావుండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, యాట బాలరాజు, తిగుళ్ల యాదమ్మ, తిగుళ్ల శంకరయ్య, బాలగోని బాలరాజు, మోగుదాల రాములు పాల్గొనడం జరిగింది.

# సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ 14వ వార్షికోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతి నిధి. మే 28

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా 14వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గౌరీశ ఫౌండేషన్ ఫౌండర్స్ శ్రీ కర్నాటి అనిల్ స్వప్న హైదరాబాద్ గార్ల పుణ్య దంపతుల సహాయార్థంతో చౌటుప్పల్ చుట్టూరా ఉన్న కండరాల క్షీణిత వెన్నుముక తీవ్ర వైకల్యం కలిగిన 45 మంది దివ్యాంగుల బాధితులకు ఒక్కొక్కరికి 2000 రూ. చొప్పున విలువైన నిత్యవసర సరుకులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక సీఐ మన్మథ కుమార్ చౌటుప్పల్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ 14 ఏళ్ల సేవా కార్యక్రమాలు నన్ను మరింత బాధ్యత పెంచాయి నాతోటి బాధితులకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని మనసున్న దాతలు లేకపోతే నేను లేనని వాళ్ల సహాయ సహకారాలు ఉండబట్టే సేవా కార్యక్రమాలు చేయగలుగుతున్నాను వాళ్లే నా దేవుళ్ళు అని అన్నారు అలాగే బాధితుల స్థితిగతులు వివరించారు దివ్యాంగులను కించపరిచిన అవమానపరిచిన 92 సెక్షన్ ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సిఐ ని కోరడం జరిగింది. చౌటుప్పల్ సీఐ మాట్లాడుతూ ప్రతిసారి ఇలాంటి ప్రోగ్రామ్కి పిలుస్తున్న బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోయినందుకు బాధపడుతున్నాను ఎంత మంచి కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అలాగే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మరియు సైబర్ క్రైమ్ దృష్టిలో పెట్టుకొని మీరందరూ కూడా అప్రమత్తంగా ఉండాలి అని చెప్పడం జరిగింది.



దివ్యాంగుల సమస్యలు నా దృష్టికి వస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తానని మాట్లాడారు అనంతరం శ్రీ కర్నాటి అనిల్ స్వప్న గార్లు సమకూర్చిన భోజనాన్ని స్వీకరించి దివ్యాంగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాతృశ్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పి యాదయ్య ప్రతిభ ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రకాష్ తండ మహేష్ అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు..

# ఓల్డ్ ఏజ్ హోమ్ అనాధ వృద్ధుల ముఖాల్లో చిరునవ్వే మాకు నిజమైన తృప్తి- కపిల్ కుమార్ అగర్వాల్

### - అధిక మాసంలో మనం చేసే ప్రతి దానం మన జీవితంలో శుభ ఫలితాలను తీసుకువస్తుంది- ఖుష్ అగర్వాల్

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో శ్రీ కృష్ణ గోపాల్ సేవా సమితి తరఫున వృద్ధాశ్రమంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, అధిక మాసంలో మనం చేసే ప్రతి దానం మన జీవితంలో ఆనందాలు మరియు శుభఫలితాలను తీసుకువస్తుందని తెలిపారు. వృద్ధాశ్రమంలో వృద్ధుల ముఖాల్లో చిరునవ్వే మాకు నిజమైన తృప్తి అని అన్నారు.అదే భావనతో మా సమితి తరఫున వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు మరియు పేదవారి బస్తీలలో ప్రతిరోజూ ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహించబడుతోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, ట్రెజరర్ ఖుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సునీల్ ధరాడే, సంజయ్ ధనావత్ మరియు సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించనుంది. మిగిలిన 500 ఇళ్లను గతంలో వివిధ గృహనిర్మాణ పథకాల కింద మంజూరై వివిధ కారణాలతో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను పూర్తి చేయడానికి కేటాయించనుంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన శనివారం సచివాలయంలో మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ నిర్ణయాలను మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి గృహనిర్మాణ, సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి వెల్లడించారు.

**అసంపూర్తి ఇళ్లకు ఇందిరమ్మ అండ...**

ఉమ్మడి ఏపీలో దివంగత వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, గత ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం లబ్ధిదారులతోపాటు ఇంకా ఎవరైనా లబ్ధిదారుల ఇళ్లు అసంపూర్తిగా మిగిలి ఉంటే ఈ పథకం కింద ప్రయోజనం కల్పించనున్నారు. పునాదులు పూర్తై గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ. 3 లక్షలు, గోడలు పూర్తై శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ. 2 లక్షల చొప్పున సహాయం చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. మూడో, నాలుగో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సైతం అసంపూర్తిగా మిగిలిన ఇళ్లకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేయాలని మంత్రివర్గ సమావేశంలో తీర్మానించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు ప్రస్తుత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అనర్హులని తొలి విడతలో ప్రభుత్వం చెప్పింది. నాడు సిమెంట్, స్టీల్, నగదు రూపంలో రూ. 25 వేలు తీసుకున్న వారిని రెండోవిడత ఇందిరమ్మ పథకం కింద అర్హులుగా పరిగణించాలని తాజాగా మంత్రివర్గం నిర్ణయించింది. ఆ రూ. 25 వేలను మినహాయించుకొని రూ. 5 లక్షల్లో మిగిలిన మొత్తాన్ని వారికి అందజేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 14,800 పూరి గూడిసెలున్నట్లు వివిధ దఫాలుగా చేసిన సర్వేల్లో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. రెండో విడత ఇందిరమ్మ పథకం కింద ఆయా కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని నిర్ణయించింది. ఇందిరమ్మ పథకం కింద కోర్ అర్బన్ ఏరియా (క్యూర్) పరిధిలో 67 లక్షల మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో 18,500 మందికి మాత్రమే సొంత స్థలాలు ఉన్నాయి. వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 5 లక్షలను నెలాఖరులోగా ప్రభుత్వం మంజూరు చేయనుంది. మిగిలిన దరఖాస్తుదారుల్లో సొంత స్థలాలు లేని 33.5 లక్షల మంది అర్హులుంటారని ప్రభుత్వం అంచనా వేసింది. క్యూర్ ఏరియాలోని గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఉన్న 24 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గాన్ని యూనిట్గా పరిగణించి అల్పాదాయ వర్గాలు (ఎల్ఐజీ), మధ్యతరగతి వర్గాల (ఎంఐజీ)కు లక్ష ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రివర్గం తీర్మానించింది.

ఎల్ఐజీ ఇళ్ల పథకం కింద 400420 చదరపు గజాల విస్తీర్ణంతో ఫ్లాట్ల నిర్మాణానికి రూ. 5 లక్షలతోపాటు అన్డివైడ్ ల్యాండ్ షేర్ను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుంది.

# ధాన్యం కుప్పల మీదే రైతన్నల చావులు..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ఆలస్యంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలాయని, అన్నదాతలు రోడ్డున పడుతున్నా పాలకుల్లో చలనం లేదంటూ మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పల మీదే రైతన్నలు గుండెలు ఆగి కుప్పకూలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. “రైతులు రాలిపోతున్నా చలనం లేని రాక్షస పాలన సాగుతోంది. అన్నదాతల చావులను చూసి ఆనందిస్తున్నావా ముఖ్యమంత్రి?” అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా నిలదీశారు. మండుటెండల్లో ఐయకే కేంద్రాల (కొనుగోలు కేంద్రాల) కాడ రైతుల గుండెలు ఆగిపోతున్నా, ఈ కర్కశ ప్రభుత్వానికి కనీసం కనికరం కలగడం లేదా అని ప్రశ్నించారు. పంటలు కొనకుండా ఇంకెంత కాలం రైతులను యాతన పెడతారని, ఇంకెన్ని చావులు కావాలి, ఇంకెన్ని కుటుంబాలు రోడ్డున పడాలో చెప్పాలని అడిగారు. ప్రభుత్వ తీరును విమర్శిస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. “దున్నపోతు మీద వానపడ్డట్టు ప్రవర్తించడం ఆపండి” అంటూ కాంగ్రెస్ సర్కార్పై ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, మంత్రులు సోయి తెచ్చుకోవాలని హితవు పలికారు.

# మహానాడు పండుగలా జరపాలి..

(మొదటి పేజీ తరువాయి)

పొదుపు చర్యలు చేపట్టాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునకు స్పందించి, ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడును రెండ్రోజులు నిర్వహించాలని నిర్ణయించినట్లు లోకేశ్ వివరించారు. దీని ప్రకారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పొలిట్బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ కేంద్రాల్లో వర్చువల్గా మహానాడు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో ఎల్ఈడీ టీవీ, స్పీకర్లు వంటి సాంకేతిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ మహానాడును క్లస్టర్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఒక మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని లోకేశ్ అన్నారు. “క్లస్టర్ ఇంఛార్జ్లకు ఎక్కువ బాధ్యత ఇవ్వాలన్నది పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశం. ఈ వ్యవస్థ ద్వారానే మనం ముందుకు వెళ్లాలి“ అని ఆయన పేర్కొన్నారు. క్లస్టర్ పరిధిలోని కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) నుంచి బూత్ ఇంఛార్జ్లు, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల సభ్యుల వరకు అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు.

# లండన్ వెళ్లొచ్చినా సైకో తత్వం పోలేదు

“గొడ్డలి పార్టీ అధ్యక్షుడు“ కొత్తగా తాను అమాయకుడినని, అహింసావాదినని మాట్లాడుతున్నారని, కానీ ఆయన చరిత్ర, ఆయన పూర్వీకుల చరిత్ర ఏమిటో ప్రపంచమంతటికీ తెలుసని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన చేసిన దారుణాలు, హత్యల గురించి రాయలసీమలో ఏ గడపను అడిగినా చెబుతారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి అడిగితే కతలు కథలుగా వివరిస్తారని, అలాంటి రాజారెడ్డి పోలికలు తనకు వచ్చాయని గర్వంగా చెప్పుకున్న వ్యక్తి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు అని ఆయన విమర్శించారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తన వ్యాపారానికి అడ్డొచ్చిన పరిటాల రవితో సహా ఎంతోమందిని హతమార్చిన చరిత్ర ఆయనదని అనగాని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలు చేసి, హత్యలు చేసి వారిపై దొంగతనం కేసులు పెట్టించిన చరిత్ర వాళ్లదని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల పాలనలో చంద్రయ్య లాంటి పార్టీ విధేయులను కూడా పార్టీ మారమని గొంతుకోసి చంపారని, అమర్నాథ్ గౌడ్, సుధాకర్ వంటి ఎందరో బలైపోయారని గుర్తుచేశారు. ఈ సైకో చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు కళ్లారా చూశారని అన్నారు.

# తెలంగాణలో ఐఏఎస్, డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు..

తెలంగాణ రెవెన్యూ డిపార్ట్మెంట్లో భారీ బదిలీలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ (పరిపాలనా పరమైన కారణాలు) పై ఆరుగురు డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ (ఁతీుఅంటవతీం ఖఅస ాశీర్ఱఅస్త్రం) శనివారం ప్రభుత్వం అఫీషియల్ ఆర్డర్స్ జారీ చేసింది. దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్ కుమార్ డి.ఎస్. జీవో (+.ూ.ఞ.చీశీ.286) రిలీజ్ చేశారు. ఈ లేటెస్ట్ ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన అధికారులు, వారి కొత్త పోస్టింగ్స్ వివరాలు కింద ఉన్న పారాగ్రాఫ్ లో చూడవచ్చు. కరీంనగర్ ఎస్డీసీ (ూణజ, ూ్రూ) గా పనిచేస్తున్న ఎస్. కిరణ్ ప్రకాష్ను స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ (=ణూ) గా బదిలీ చేశారు. అలాగే స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓగా పోస్టింగ్ ఆర్డర్స్లో ఉన్న ఆర్.వి. రాధా బాయిని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (వీూ&ఖణ) డిపార్ట్మెంట్కు బదిలీ చేస్తూ.. అక్కడ నుండి కుడా (ఖఖణూ) ఎస్డీసీగా వన్ ఇయర్ పీరియడ్ కోసం డెప్యుటేషన్పై నియమించారు.

# యుద్ధమా? ఒప్పందమా?

వాషింగ్టన్/ఇస్లామాబాద్: పశ్చిమాసియాలో సంక్షోభానికి తెరదించడానికి ఇరాన్ తమతో ఒప్పందానికి రాకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఇరాన్పై బాంబు దాడులు పునఃప్రారంభించాలా? లేదా? అనే దానిపై తన ఆలోచనలు ఫిఫ్టీ.. ఫిఫ్టీగా ఉన్నాయని తేల్చిచెప్పారు. ఆదివారం నాటికి తుది నిర్ణయం తీసుకోవాలని ఆశిస్తున్నట్లు స్పష్టంచేశారు. ఆయన శనివారం ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. ఇరాన్ వ్యవహారంలో రెండు అంశాల్లో ఏదో ఒకటి జరుగుతుందని అనుకుంటున్నానని వెల్లడించారు. ఒకటి.. వారు(ఇరాన్) ఇంతకు ముందెన్నడూ ఎదుర్కోనంత గట్టిగా తాను దెబ్బకొడతానని వ్యాఖ్యానించారు. రెండోది.. ఒక మంచి ఒప్పందంపై ఇరాన్, అమెరికా సంతకాలు చేస్తాయని పేర్కొన్నారు. యుద్ధం కావాలో లేక ఒప్పందం కావాలో ఇరాన్ త్వరగా తేల్చుకోవాలని సూచించారు. ఇరాన్తో తాను చక్కటి ఒప్పందాన్ని కుదుర్చుకోవచ్చని లేదా ఆ దేశాన్ని పూర్తిగా నాశనం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇరాన్, పాకిస్తాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఒక ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీని ప్రకారం.. అమెరికా, ఇరాన్లు సైనిక చర్యను నిలిపివేయాలి. ఒక స్పష్టమైన ఒప్పందానికి రావడమే లక్ష్యంగా 30 రోజుల పాటు విస్తృతస్థాయిలో చర్చలు జరపడానికి ఇరుదేశాలు అంగీకరించాలి.



## జమ్మిగడ్డలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కాప్రా, వార్త మిర్రర్, మే 28 : తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, ముఖ్యమంత్రి దివంగత స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ పుట్టిన రోజు సందర్భంగా వేడుకలను జమ్మిగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజక వర్గంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో జమ్మి గడ్డ చౌరస్తా లో ఉన్న యన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమము లో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మేడ్చల్ కన్వీనర్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ పాల్గొని యన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పేదలకు అరటి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమము లో తెలంగాణ తెలుగు దేశం పార్టీ మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, మాజీ కౌన్సిలర్లు గడ్డమీది రాములు యాదవ్,ఎర్ర రమేష్ గౌడ్,తెలంగాణ తెలుగు దేశం పార్టీ బి సి సెల్ మాజీ జనరల్ సెక్రటరీ దూడల సాంబమూర్తి గౌడ్, తెలంగాణ తెలుగు దేశం పార్టీ మహిళా సెక్రటరీ దూడల నిర్మలా గౌడ్, ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్,సీనియర్ నేతలు బింగి బిక్షపతి గౌడ్, కొమ్ము ఉపేందర్, తాళ్లూరి చంద్రశేఖర్,బోడిగే రాజు, మొవ్వ శ్రీనివాస కుమార్, గోబేరు రమేష్, బుజ్జి అన్న, బొప్పన శ్రీనివాస్, వీర శేఖర్, నాగేశ్వరావు, మదమంచి బుచ్చయ్య చౌదరి, యాదగిరి, నర్సింహ,సత్యనారాయణ, వీరమాచినేని నాగేంద్రప్రసాద్, పోట్ల సతీష్ కుమార్, నవీన్, కొండపనేని శివాజీ, సురేంద్ర,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చంద్రపురి కాలనీలో చిన్నారులకు క్రీడా సామాగ్రి అందజేత

కాప్రా, వార్తా మిర్రర్, మే 28 :

కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపురి కాలనీ లో వృద్ధులు, చిన్నారులతో తాజా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి సమావేశమయ్యారు . ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ, జీవితంలో విద్య ఎంత ముఖ్యమో అదే విధంగా క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో పాల్గొనడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగవచ్చని వివరించారు.క్రీడలు క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతాయని చెప్పారు.భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు సాధించాలంటే విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని చిన్నారులకు సూచించారు.ఈ సందర్భంగా బాలురు, బాలికలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. యువతకు విద్య, క్రీడల పరంగా తన సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కాలనీ పెద్దలకు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు చిన్నారులకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్టీఆర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి

కాప్రా, వార్త మిర్రర్, మే 28 :స్వర్ణీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని హైటెన్షన్ రోడ్‌లో కమ్మవారి సేవా సమితి,జమ్మిగడ్డ, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన అతిథిగా హాజరయ్యారు.అనంతరం మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినీరంగంలో కూడా చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.తెలుగు జాతి గర్వించదగ్గ మహానుభావుడైన ఎన్టీఆర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి ,టీడీపీ, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్

వార్త మిర్రర్ రాయికలప్రతినిధి మే 28త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లింలు గురువారం రోజున రాయికల్ పట్టణం లో ఈద్గా లో ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్‌రాయికల్ పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో ప్రార్థనలు చేసిన ముస్లింలు త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవులలో త్యాగనిరతిని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ సారాంశమని మత పెద్దలు తెలిపారు. అన్ని గుణాలలో దాణగుణమే ఉత్తమమైనదని హజ్రత్ ఇబ్రహీం నిరూపించారని, సకల మానవాళికి హజ్రత్ ఇబ్రహీం దానగుణం అనుసరనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం కమిటీ అధ్యక్షులు అబ్దుల్ నయీమ్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ షాకీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముబీన్, ఈద్గా అధ్యక్షులు మజీద్ ఆలం, అబ్దుల్ నబీ ముస్తాక్ అహ్మద్, ముజాఫర్, సయ్యద్ రసూల్, సోహెల్ మన్సూర్, ఫయాజ్ అలీ, రషీద్, మసీదుల ఇమాములు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 28తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను గురువారం రాయికల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా టీడీపీ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంగడి బజార్ లోని తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సోమ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సామాన్య ప్రజలను, పేదలను, బడుగు బలహీన వర్గాల ప్రజలను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి దొరతనాన్ని ఉక్కుపాదంతో అణచివేసి, ప్రతినిత్యం ప్రజల అవసరాలు తెలుసుకుని అభివృద్ధి దిశలో నడిపిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీఆర్" అని కొనియాడారు. డ్వాక్రా మహిళా సంఘాలకు నాంది పలికి,మహిళలంటే ఆదిపరాశక్తి అని చాటి, మహిళలకు ప్రతి రంగంలో 50 శాతం రిజర్వేషన్ ఉండాలని, ప్రతి రంగంలో ముందుండాలని మహిళలను ప్రోత్సహించిన మహాయోధుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాహెబ్ హుస్సేన్, కల్లెడ రాజరెడ్డి, బొల్లారపు



రాజేశం, చింత అశోక్, ఎస్.కె. మున్వర్, మారంపెల్లి సాయిలు, సామల్ల ప్రసాద్, బైరి జనార్దన్, సిద్దాల భీమయ్య, ఆత్రం ఆనంద్, కొత్తపెల్లి హన్మాండ్లు, మహమ్మద్ సవీర్, తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు 'ఫ్యామిలీ సర్టిఫికెట్'తో అత్తామామల ఇల్లు స్వాహా

### రాయికల్ మండలం సింగరావుపేటలో వెలుగుచూసిన బాగోతం
### అధికారులతో కుమ్మక్కై 'ఏకైక వారసురాలి'గా కోడలి సర్టిఫికెట్
### వృద్ధుల ఇంటిని సైతం తన పేరిట మార్చుకున్న వైనం
### కార్యదర్శి, కారోబార్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుల ఫిర్యాదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి. మే 28



కన్న కొడుకు చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న వృద్ధ తల్లిదండ్రులను ఆదుకోవాల్సిన కోడలు, అధికారులతో కుమ్మక్కై వారిని నడివీధిన పడేసిన దారుణ ఘటన జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని సింగరావుపేటలో వెలుగుచూసింది. అసలు మిగతా కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కనీస విచారణ జరపకుండానే తప్పుడు 'కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం' జారీ చేసిన స్థానిక అధికారుల నిర్వాకం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. బాధితులు గాజర్ల లక్ష్మణ్, ఆయన భార్య లక్ష్మి అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు పత్రం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... సింగరావుపేట గ్రామానికి చెందిన వీరి కుమారుడు గజర్ల రాకేష్ గత ఏడాది మే 5న (05-05-2025) మరణించాడు. అయితే, రాకేష్ భార్య గాజర్ల సుమలత.. అత్తామామలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కారోబార్‌లతో కుమ్మక్కైంది. చనిపోయిన రాకేష్‌కు తానొక్కతే (ఏకైక) వారసురాలిని అని తెలుపుతూ తప్పుడు వివరాలతో 'ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్' సృష్టించింది. దీనికి సదరు అధికారులు కూడా వంతపాడి కనీస విచారణ చేయకుండానే, తల్లిదండ్రుల పేరును ఎగవేసి కోడలికి సర్టిఫికెట్ జారీ చేశారు.

### అత్తామామల ఇల్లు కూడా లాక్కున్న కోడలు

అధికారుల అండతో తప్పుడు సర్టిఫికెట్ సృష్టించిన సుమలత.. అదే అదునుగా వృద్ధ అత్తామామలు ఉంటున్న ఇంటిని సైతం వారికి తెలియకుండా తన పేరు మీదకు మార్చుకుంది. కొడుకు చనిపోయిన బాధలో ఉన్న ఆ వృద్ధులకు, కోడలు ఇంటిని లాక్కున్న విషయం తెలిసి కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక వ్యక్తి చనిపోతే, చట్టప్రకారం భార్యతో పాటు తల్లిదండ్రులు కూడా వారసులే అవుతారు. కానీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే ఆ నిబంధనలను తుంగలో తొక్కారు. ఈ సందర్భంగా బాధితుడు గాజర్ల లక్ష్మణ్ మాట్లాడుతూ గరిపట్టి జారి చేసిన అధికారి ఎవరు? జారి చెసిన వారిపై చార్యలు తేసుకోవలాని కొరుతుమున్నం తహసీల్దార్, ఎంపీడీఓ అండ్ ఎంపీవో అధికారులకి ఫిర్యాదు ఇచ్చిన ఎలాంటి విచారణ జరపలేదు అన్నారు. తమ అనుమతి లేకుండా, వాస్తవాలను దాచిపెట్టి సృష్టించిన ఈ అక్రమ ధృవీకరణ పత్రాన్ని వెంటనే రద్దు చేయాలని గాజర్ల లక్ష్మణ్ దంపతులు డిమాండ్ చేస్తున్నారు. మోసపూరితంగా లాక్కున్న తమ ఇంటిని తమకు దక్కేలా చేయాలని, అలాగే విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఈ దారుణానికి సహకరించిన కార్యదర్శి, కారోబార్‌లపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.

# ఘనంగా వీర్ సావర్కర్ జయంతి వేడుకలు

వార్త మిర్రర్, మందమర్రి మే 28:

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్ 143 వ జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని మాజీ ఆర్మీ ఉద్యోగి సింగరేణి సెక్యూరిటీ ఉద్యోగి రాజేష్ పివ్వల్ , రాణి పివ్వల్ దంపతులు వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్ సావర్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం కేకును కోసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ పివ్వల్ మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితాన్ని, సుఖ సౌక్యాలను పక్కన పెట్టి దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహానుభావుడు వీర్ సావర్కర్ అని ఆయన సేవలను కొనియాడారు .అండమాన్ సెల్యులర్ జైలులో ఎన్నో అమానుష హింసలు అనుభవించినా, ఆయనలో దేశభక్తి ఏమాత్రం తగ్గలేదన్నారు. ఆయన ధైర్యం, దేశప్రేమ, గొప్ప మేధస్సు, సామాజిక సంస్కరణలపై చేసిన కృషి బావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో చింతల రమేష్, దానేపల్లి తిరుపతి, మహేందర్, రాజు,శంకర్, రోజా, సుశీల, లక్ష్మి,చంద్రకళ, నిర్మల,రజిత, శ్రీజ లు పాల్గొన్నారు.

# బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి మృతికి పల్లె రవికుమార్ గౌడ్ సంతాపం

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి ఈ నెల 23వ తేదీన ఉదయం 7 గంటల 45 నిమిషాలకు మరణించడం పట్ల తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొంగు ప్రసాద్ గౌడ్ గారి నివాసానికి వెళ్లిన పల్లె రవికుమార్ గౌడ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాతృవియోగం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆ భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అలాగే కుటుంబ సభ్యులకు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం, మనోబలం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు.ఆయన వెంట బీసీ సంఘా రాష్ట్ర నాయకుడు పాలకూరి కిరణ్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు పోగుల ప్రకాష్, బొంగు అంజన్ కుమార్, మల్లయ్య, బిక్షపతి తదితర నేతలున్నారు.



# పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి

### ఎన్టీఆర్ చేసిన కృషి మరువలేనిది.
### తెదేపా మున్సిపాలిటీ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 28

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ తెదేపా మున్సిపాలిటీ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్‌టీఆర్‌దేనని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, ఎడ్ల రామ్ రెడ్డి, నాయకులు పాశం రఘుపతి, పోలోజు



గోవింద చారి, బొంగు బాదుషా, మండల కార్యనిర్వహణ కార్యదర్శి తడక కోటేశ్వర్, గోగినేని కృష్ణ తేజ, నూనె వెంకటేష్ యాదవ్, చెరుకు అశోక్ గౌడ్, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, గుర్రం నరసింహ కొయ్యడ నరసింహ గౌడ్, అంతటి కిష్టయ్య, గుర్రం యాదగిరి,నారగోని అంజయ్య మందడిపి శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# కిష్టంపేట గ్రామ సమీప పొలాలలో భారీ అగ్ని ప్రమాదం

### గ్రామానికి తప్పిన అగ్ని ప్రమాద ముప్పు
### సమిష్టి కృషితో మంటలను అర్పిన గ్రామ ప్రజలు, ఫైర్ సిబ్బంది

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలలలో గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఎండల తీవ్రత, వడగాల్పు ల ప్రభావంతో మంటలు వేగంగా వ్యాపిస్తూ పక్కనే ఉన్న పొలాలు, గడ్డి వాములకు మొక్కజొన్న బూరుకు తగిలి మంటలు తీవ్ర రూపం దాల్చాయి. దీంతో స్థానికులు వెంటనే



అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. అయితే ఫైర్ ఇంజన్ ఆలస్యంగా వచ్చే పరిస్థితి ఉండటంతో మంటలు మరింత విస్తరించే ప్రమాదాన్ని గుర్తించిన కిష్టంపేట నాయకులు, ప్రజలు వెంటనే అప్రమత్తమయ్యారు. గ్రామ పంచాయతీకి చెందిన నీటి ట్యాంకర్‌ను, అందుబాటులో ఉన్న బావుల పంపు సెట్లను సంఘటనా స్థలానికి తరలించి సహాయక చర్యలు ప్రారంభించారు. స్థానిక నాయకులు, గ్రామస్తులు,


యువకులతో కలిసి ట్యాంకర్ పైపు ద్వారా నీటిని చల్లారు. అనంతరం గ్రామస్తులకు తోడుగా ఫైర్ ఇంజన్ కూడా రావడం తో ఫైర్ సిబ్బంది, గ్రామస్తులు కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అందరి సమిష్టి కృషితో మంటలు పూర్తిగా ఆరిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామ ప్రజలు తెలిపారు.



# గేమ్‌ఛేంజర్ వచ్చేది అప్పుడే?



రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' విషయంలో కొత్త అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ఎప్పుడు విడుదల అవుతుందా? అని ఆశగా ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది నిజంగా చల్లని వార్తే. వచ్చే ఏడాది సమ్మర్‌లోపు ఈ చిత్రం షూటింగ్‌ను ముగించనున్నట్టు సమాచారం. దాదాపు 90శాతం ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ఇదిలావుంటే.. శంకర్ దర్శకత్వంలోనే కమల్‌హాసన్ నటిస్తున్న 'భారతీయుడు 2' కూడా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దీన్నిబట్టి ఒక రెండునెలలు అటుఇటుగా రెండు సినిమాలూ విడుదలయ్యే అవకాశం ఉందని సినీవర్గాల సమాచారం. ఇక రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' సినిమా విషయానికొస్తే, సమకాలీన రాజకీయాలను ప్రశ్నిస్తూ, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ శంకర్ తెరకెక్కిస్తున్న విప్లవాత్మక చిత్రంగా 'గేమ్‌ఛేంజర్'ని చెప్పొచ్చు. ఇందులో రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కైరా అద్వానీ, అంజలీ కథానాయికలు. ఇంకా శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



# మహిషాసురుడి కథ కరావళి

కన్నడ హీరో ప్రజ్వల్ దేవరాజ్ నటించిన తాజా చిత్రం 'కరావళి'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో గురుదత్త గనిన తెరకెక్కించారు. త్వరలో విడుదలకానుంది. సోమవారం ఫస్ట్‌లుక్ ప్రోమోను విడుదల చేశారు. ఓ వైపు గేదె ప్రసవం, మరోవైపు హీరో జననం..ఈ రెండింటికి ఏదో సంబంధం ఉన్నట్లు చూపించడం..చివరకు హీరో మహిషాసురుడిగా మారినట్లు చూపించడం ఉత్కంఠను పంచింది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'కరావళి అనే గ్రామంలో జరిగే కథ ఇది. మన భాష, సంస్కృతి మూలాల్లోంచి కథను తీసుకున్నాం. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: అభిమన్యు సదానందన్, సంగీతం: సచిన్ బస్రూర్.

# పద్దెనిమిదేళ్ల విరామం తర్వాత

త్రిష

అందంగా ఉంటుంది. తెరపై ఆమె యాటిడ్యూడ్ మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా ఉంటుంది. ఆ నవ్వు విప్పారిన పొద్దుతిరుగుడుపువ్వులా ఉంటుంది. మొన్నామధ్య వచ్చిన మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్'లో చాలామంది హీరోయిన్లున్నా, అందంలో అందరికంటే ఒకమార్కు ఎక్కువ త్రిషకే పడిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అందుకే.. నేటికీ పెద్దపెద్ద సినిమాలు ఈ అందాన్నే వరిస్తున్నాయి. ఇటీవలే తమిళ విజయ్‌కి జోడీగా ఆమె నటించిన 'లియో' సినిమా విడుదలై మంచి వసూళ్లే రాబట్టింది. త్వరలో మరో భారీ సినిమాలో నటించనుంది త్రిష. అది కూడా తెలుగు సినిమా. అందునా మెగాస్టార్ సినిమా. అవును.. చిరంజీవి హీరోగా మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో త్రిష ప్రధాన కథానాయికగా ఎంపికైంది. అనుష్క, నయనతార, ఐశ్వర్యరాయ్ ఇలా చాలామంది హీరోయిన్ల పేర్లు ఈ పాత్ర విషయంలో వినిపించాయి. చివరకు త్రిష ఖరారైంది. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.

వైమానిక వీరుని కథ

వైమానిక వీరుల పరాక్రమాలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొన్న సవాళ్లను ఆవిష్కరిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆపరేషన్ వాలైంటైన్'. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ దర్శకుడు. మానుషి చిల్లార్ కథానాయిక. సందీప్ ముద్దా నిర్మాత. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 16న విడుదల చేయబోతున్నారు. త్వరలో టీజర్ రిలీజ్ కానుంది. దర్శకుడు మాట్లాడుతూ ' ఈ సినిమాలో వరుణ్‌తేజ్ ఎయిర్ పైలట్‌గా కనిపిస్తాడు. రాడార్ ఆఫీసర్ పాత్రలో కథానాయిక మానుషి చిల్లార్ నటిస్తున్నది. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో వస్తున్న తొలి తెలుగు చిత్రమిది. దేశం ఎదుర్కొన్న అతిపెద్ద వైమానిక దాడుల నేపథ్యంలో యదార్థ

# వైమానిక వీరుని కథ

వైమానిక వీరుల పరాక్రమాలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొన్న సవాళ్లను ఆవిష్కరిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆపరేషన్ వాలైంటైన్'. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ దర్శకుడు. మానుషి చిల్లార్ కథానాయిక. సందీప్ ముద్దా నిర్మాత. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 16న విడుదల చేయబోతున్నారు. త్వరలో టీజర్ రిలీజ్ కానుంది. దర్శకుడు మాట్లాడుతూ ' ఈ సినిమాలో వరుణ్‌తేజ్ ఎయిర్ పైలట్‌గా కనిపిస్తాడు. రాడార్ ఆఫీసర్ పాత్రలో కథానాయిక మానుషి చిల్లార్ నటిస్తున్నది. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో వస్తున్న తొలి తెలుగు చిత్రమిది. దేశం ఎదుర్కొన్న అతిపెద్ద వైమానిక దాడుల నేపథ్యంలో యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించాం. దేశభక్తి ప్రధానంగా ఆకట్టుకుంటుంది. 'మేజర్' వంటి విజయం తర్వాత సోనీ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఉంది' అని చిత్రబృందం పేర్కొంది.



# బాలీవుడ్‌లో సత్తా చూపిస్తా

అగ్ర కథానాయిక కీర్తి సురేష్ ఏ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతుంది. వాణిజ్య చిత్రాలతో పాటు మహిళా ప్రధాన కథాంశాల్లో కూడా తనదైన నటనతో మెప్పిస్తుంది. ఈ ఏడాది విడుదలైన 'దసరా' చిత్రంలో వెన్నెలగా అద్భుతాభినయంతో మెప్పించింది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తూ నటిస్తున్న వెబ్ సిరీస్ 'అక్క'. పీరియాడిక్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనున్న ఈ సిరీస్‌ను బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్‌లో రాధికా ఆప్టేతో కలిసి నటించనుంది కీర్తి సురేష్. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ఈ సిరీస్ తాలూకు రిహార్సల్స్ ముంబయిలో జరుగుతున్నాయి. సోమవారం ముంబయిలో అడుగుపెట్టిన కీర్తి సురేష్ తన తొలి బాలీవుడ్ వెబ్ సిరీస్ గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. బాలీవుడ్‌లో తన ప్రయాణం ఈ సిరీస్‌తో మొదలుకావడం ఆనందంగా ఉందని, తాను పోషించిన పాత్ర కూడా పూర్తి కొత్తదనంతో ఉంటుందని కీర్తి సురేష్ పేర్కొంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. కీర్తి సురేష్ ప్రస్తుతం తమిళంలో సైరన్, రఘుతాథ, రివాల్వర్ రాణి, కన్నివేడి వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

